




# కరపత్రం

SINCE 2014

ఆదివారం ఫిబ్రవరి 09 2025 సంపుటి :0 సంచిక : 118 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు: 4


### నిన్న వరంగల్ డీటీసీ అరెస్టు.. నేడు డీటీఓపై బదిలీ వేటు




2

వరంగల్ రవాణా శాఖ కార్యాలయ ప్రక్షాళనపై ప్రభుత్వం దృష్టి పెట్టింది.

### కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నరు : కేటీఆర్



2

### మా ఇద్దరి ఆలోచనలు ఒకే రకంగా ఉంటాయి.. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై కేటీఆర్ ప్రశంసలు



2

## ఆప్ ఓటమి.. కాంగ్రెస్ చతికిల.. విపక్షాల ఐక్యత సున్నా!

దిల్లీ: దేశ రాజధాని దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించింది. లోక్‌సభ ఎన్నికల్లో దిల్లీలోని ఏడుకు ఏడు సీట్లూ వరుసగా మూడు సార్లు క్లీన్‌స్వీప్ చేసిన ఆ పార్టీ.. తాజాగా అసెంబ్లీ ఎన్నికల్లోనూ సత్తా చాటింది. తాజా విజయంతో తన పంతాన్ని నెగ్గించుకుంది. ఇక గతంలో దాదాపు 15 ఏళ్ల పాటు నిర్విరామంగా దిల్లీని ఏలిన కాంగ్రెస్ పార్టీ సున్నాకే పరిమితం అయ్యింది. ఈ ఎన్నికల ఫలితాలు భాజపా పట్టుదలను నిరూపించగా.. అదే సమయంలో ప్రతిపక్షాల ఐక్యతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆప్, కాంగ్రెస్ కలసి పోటీ చేసి.. ఏడాది తిరగకముందే మళ్లీ విడివిడిగా పోటీ చేయడంతో ఇండియా కూటమి ఐక్యతపై మరోసారి నీలినీడలు కమ్ముకున్నాయి. 2



# దిల్లీని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటాం - ప్రధాని మోదీ

దిల్లీ: ఆప్ నుంచి విముక్తి లభించిందని దిల్లీ ప్రజలు సంతోషంగా ఉన్నారని, దిల్లీని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటామని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా భాజపా శ్రేణులు ఆ పార్టీ ప్రధాన కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మోదీని గజమాలతో సత్కరించారు. విజయోత్సవ సభలో ప్రధాని మాట్లాడుతూ.. దిల్లీ ప్రజల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోందన్నారు. దిల్లీ విజయంతో భాజపా కార్యకర్తల్లో ఉత్సాహం పెరిగిందన్నారు.

వికసిత్ రాజధానిగా మార్చే అవకాశం మాకు ఇచ్చారు

"దిల్లీలో విజయం సామాన్య విజయం కాదు. వికసిత్ రాజధానిగా మార్చే అవకాశం మాకు ఇచ్చారు. దిల్లీని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటాం. మా పార్టీపై నమ్మకం ఉంచిన దిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు. దిల్లీ ప్రజలు చూపించిన ప్రేమను అనేక రెట్లు పెంచి తిరిగిస్తాం. పదేళ్ల కష్టాలు, సమస్యల నుంచి దిల్లీకి విముక్తి లభించింది. పదేళ్లపాటు దిల్లీని అహంకారంతో పరిపాలించారు. ఇక నుంచి దిల్లీలో వికాస్, విజన్, విశ్వాస్ నినాదాలతో పరిపాలన. దిల్లీ విజయానికి కష్టపడిన కార్యకర్తలకు అభినందనలు. నిజమైన విజేతలు దిల్లీ ప్రజలే. అడ్డదారుల్లో వచ్చిన వారికి ప్రజలు షాక్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా 3 సార్లు మొత్తం సీట్లు మాకే ఇచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కారుపై ఇక్కడి ప్రజలు నమ్మకం



## దిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కార్: కిషన్‌రెడ్డి

- దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా గెలుపు దిశగా దూసుకెళ్తోంది.
- దిల్లీలో 27 ఏళ్ల తర్వాత భాజపా అధికారంలోకి వస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.
- భాజపా ప్రభుత్వం ఏర్పడి దిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కార్ పని చేయబోతుందని పేర్కొన్నారు.
- కర్ణాటక, తెలంగాణలో కూడా భాజపా అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

2లో

ఢిల్లీ ఎన్నికలు..

## మేధావి వర్గం ఓట్లు భాజపాకే: బండి సంజయ్



- భాజపా ఆధిక్యంలో కొనసాగుతోంది.
- దిల్లీ ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీని చీపురుతో ఊడ్చేశారని వ్యాఖ్య.
- అవినీతి, కుంభకోణాలు, జైలు పార్టీలు వద్దని ప్రజలు తీర్మానించారని అన్నారు.
- మేధావి వర్గం భాజపాకు మద్దతుగా ఓటు వేసిందని పేర్కొన్నారు.

2లో



## దిల్లీ ఓటర్లకు సెల్యూట్..

### అభివృద్ధి మా గ్యారంటీ: ప్రధాని మోదీ

దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించింది. దీనిపై ప్రధాని మోదీ స్పందించారు. దిల్లీ: 27 ఏళ్లపాటు కాంగ్రెస్ , ఆమ్‌ఆద్మీపార్టీ పాలన చూసిన దిల్లీ ఓటర్లు ఈసారి భాజపా కు అవకాశం ఇచ్చారు. కమలం పార్టీకి భారీ విజయాన్ని కట్టబెట్టారు. అందుకుగానూ ప్రధాని మోదీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. దిల్లీ ఓటర్లకు సెల్యూట్ అంటూ ఎక్స్ వేదికగా సంతోషం వ్యక్తంచేశారు. భాజపాకు చరిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టిన సోదరసోదరీమణులకు అభినందనలు తెలియజేశారు. ఇక అభివృద్ధి తమ గ్యారంటీ అన్నారు

## మోదీపై విశ్వాసం మరోసారి రుజువైంది: పవన్ కల్యాణ్



అమరావతి: దిల్లీ అసెంబ్లీ ఎన్నికలతో ప్రధాని మోదీ పై విశ్వాసం మరోసారి రుజువైందని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. దిల్లీ ఎన్నికల్లో భాజపా విజయం సాధించడంపై ఆయన స్పందించారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేలా మోదీ పాలన సాగిస్తున్నారని కితాబిచ్చారు. మోదీ నిర్దేశించిన లక్ష్యం అందుకోవడంలో దిల్లీ పాత్ర అత్యంత కీలకమని చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారా దేశ రాజధానిలో సమ్మిళిత అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. అమిత్ షా రాజకీయ అనుభవం, చాతుర్యం సత్ఫలితాలనిచ్చాయని తెలిపారు.

## ఎన్నాళ్లో వేచిన కమలం..

### కేజ్రీ'వాల్'ను కూల్చిన 'ఒక్క ఛాన్స్' ఫిరంగి

**దిల్లీ పీఠంపై కాషాయ జెండా ఎగిరింది. అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా విజయఢంకా మోగించడంతో 27 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ ఫలించింది.**

లోక్‌సభ ఎన్నికల్లో దిల్లీ ఓటర్లు భాజపా వైపే మొగ్గుచూపుతూ వస్తున్నా.. అసెంబ్లీకి వచ్చేసరికి భాజపాను 27ఏళ్లుగా దూరం పెడుతూ వచ్చారు. కానీ, ఈసారి దిల్లీ పీఠాన్ని దక్కించుకోవాలని పంతం పట్టిన కమలనాథులు తమ వ్యూహాలతో ఆప్‌ను మట్టికరిపించారు. కేజ్రీవాల్ పాలనా వైఫల్యాలను ఎండగట్టడం, స్థానిక సమస్యల పరిష్కారం, 'ఉచిత' వ్యూహాలు, ఒక్క ఛాన్స్ అంటూ ప్రచారపర్వం కొనసాగించిన భాజపాకే దిల్లీ ఓటర్లు ఈసారి జైకొట్టారు!

#### సీఎం ఫేస్ లేకుండానే..

దేశ రాజధాని నగరంలో ఎలాగైనా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలనే సంకల్పంతో ఉన్న భాజపా.. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనే విషయాన్ని చెప్పకుండానే ఎన్నికలకు వెళ్లింది.



- దిల్లీ పీఠంపై కాషాయ జెండా ఎగిరింది.
- భాజపా 27 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ ఫలించింది.
- ఆప్ హ్యాట్రిక్ ఆశలకు గండికొట్టి కమలనాథులు విజయ ఢంకా మోగించారు.
- దేశాన్ని సుదీర్ఘకాలం పాలించిన కాంగ్రెస్‌కు చెక్ పెడుతూ గెలుపు పథంలో దూసుకెళ్తోన్న భాజపాకు దక్షిణాది రాష్ట్రాల్లో ఒడుదొడుకులతో పాటు దిల్లీ అసెంబ్లీ పీఠం మాత్రం కొరకరాని కొయ్యగా మారింది.

2లో

# సంపాదకీయం




## ఆర్థిక సర్వే అరణ్య రోదన

నాకు గుర్తు ఉన్నంతవరకు, రాజకీయ లక్ష్యాలతో రూపొందిన నిర్మలా సీతారామన్ 8వ బడ్జెట్ లాంటిది మరొకటి మరెన్నడూ లేదు. ఆర్థిక వ్యవస్థను సంస్కరణలతో పునర్వ్యవస్థీకరించేందుకు అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలో ఘోరంగా విఫలమైన బడ్జెట్ మరొకటి లేనేలేదని కచ్చితంగా చెప్పగలను. తదుపరి దశ ఆర్థిక సంస్కరణలకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారు. అయినా ప్రభుత్వం విఫలయింది. ప్రజలకు తీవ్ర ఆశాభంగం కలిగించింది.2024లో పరిస్థితులు ఎలా ఉన్నాయో ఒకసారి సింహావలోకనం చేసుకోండి. భారతీయ జనతా పార్టీకి ప్రజలు వరుసగా మూడోసారి అధికారమిచ్చారు. అయితే ఒక హెచ్చరిక స్పష్టంగా చేశారు. మీకు తగినంత మంది ఎంపీలు ఉన్నారు. అయితే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన పూర్తి మెజారిటీ మీకు లేదు. రాజ్యాంగాన్ని మార్చివేసేందుకు మీరు ప్రయత్నించ కూడదు. ఏకాభిప్రాయ సాధనతో మీరు పరిపాలన చేయాలి. నిరుద్యోగిత, పేదరికం, అసమానతలు, ద్రవ్యోల్బణం, రైతుల దురవస్థ, మౌలిక సదుపాయాల కొరత మొదలైన సమస్యల పరిష్కారానికి మీరు శ్రద్ధ చూపాలి.సరిగ్గా ఇటువంటి పరిస్థితులనే కాదూ 1991లో ప్రధాని పీవీ నరసింహారావు, ఆర్థిక మంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ ఎదుర్కొన్నది? కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రధానమంత్రి ఆర్థికమంత్రి ఆ అవకాశాన్ని అందిపుచ్చుకుని నవ పథనిర్దేశక ఆర్థిక సంస్కరణలు ప్రకటించారు. జూలై 1, 1991న ప్రారంభమైన ఆ సంస్కరణల తొలి దశ ఆగస్టు 15, 1991న ముగిసింది (రూపాయి విలువ తగ్గింపు, వాణిజ్య సంస్కరణలు, ద్రవ్య రంగ సంస్కరణలు, పన్నుల సంస్కరణలు, నూతన పారిశ్రామిక విధానం మొదలైనవి ఆ తొలి దశలో అమలయ్యాయి.2024 సార్వత్రక ఎన్నికల తరువాత జూలై 23, 2024న నరేంద్ర మోదీ%–%సీతారామన్ ప్రథమ బడ్జెట్‌ను ఎవరినీ ఉత్సాహపరచలేకపోయింది. ఆర్థికాభివృద్ధిని వేగిరపరిచే ప్రభావాన్ని చూపడంలో విఫలమయింది. పాలకులు అందుకు ఎన్నో సాకులు చూపారు. ఆ బడ్జెట్ సంవత్సరం ముగిసేలోగా ఆర్థిక వ్యవస్థ పురోగతి మందగించింది. వేతనాలు స్తంభించిపోయాయి. ద్రవ్యోల్బణం పెరిగిపోయింది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తగ్గిపోయాయి విదేశీ కంపెనీలు తమ పెట్టుబడులను వెనక్కి తీసుకున్నాయి. వ్యాపార సంస్థలు, వ్యాపారవేత్తలు సింగపూర్, దుబాయి, అమెరికాకు వలస వెళ్లారు. 'ఈ పరిస్థితులను చక్కదిద్దేందుకు ప్రభుత్వం ఎందుకు పూనుకోవడం లేదు? తక్షణమే పటిష్ఠ చర్యలు చేపట్టాలని పాలకులను గట్టిగా కోరేదెవరు?' అనే ప్రశ్నలను ప్రతి ఒక్కరూ అడిగారు.అదృష్టవశాత్తు ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు (సీఈఏ) 'ఆర్థిక సర్వే%–2024–%25' మున్నుడిలో ఒక అర్థవంతమైన, కార్యసాధక సలహా ఇచ్చారు. 'ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలపై నియంత్రణలు ఎత్తివేయాలి' అన్నది ఆయన సలహా. సముచితమైన సలహా, సందేహం లేదు. ఆర్థిక సర్వేలో 13 అధ్యాయాలు ఉన్నాయి. సీఈఏ సలహాలు, సిఫారసులు ఏమిటి, వాటికి ప్రభుత్వ ప్రతిస్పందన (లేదా స్పందనారాహిత్యం) ఏమిటో వివరించేందుకు నాలుగు అధ్యాయాల గురించి ప్రస్తావిస్తాను మొదటి అధ్యాయం (ఆర్థిక వ్యవస్థ స్థితిగతులు)లో ఆర్థికాభివృద్ధి మందగతిలోకి జారిపోవడానికి కారణాలను నొక్కి చెప్పారు. పోటీ తత్వాన్ని మెరుగుపరిచేందుకు నియంత్రణలు ఎత్తివేయాలని, సంస్థాగత సంస్కరణలు అమలుపరచాలని సీఈఏ సిఫారసు చేశారు. ఆర్థికమంత్రి ఆ సిఫారసుకు పూర్తిగా విరుద్ధమైన చర్యలు చేట్టారు. ప్రస్తుతం అమలులో ఉన్న పథకాలకు మరిన్ని నిధులు కేటాయించారు. సరికొత్తగా 7 స్కీమ్‌లు, 8 మిషన్‌లు, 4 ఫండ్స్‌ను ప్రకటించారు! డీరెగ్యులేషన్‌కు నిర్దిష్ట ప్రతిపాదన ఏదీ లేదు. ఏ రంగంలోనూ పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు తోడ్పడే చర్యలు ఏవీ ప్రకటించలేదు.ప్రస్తుతం దేశాన్ని పట్టి పీడిస్తున్న విషమ సమస్య నిరుద్యోగిత. ముఖ్యంగా పిల్లలు నిరుద్యోగులుగా ఉండిపోయిన కుటుంబాల వెతలు మాటల్లో చెప్పలేనవి. 12వ అధ్యాయం (ఉద్యోగిత, నైపుణ్యాల అభివృద్ధి)లో నిరుద్యోగిత రేటు 2023%–%24లో 3.2 శాతానికి తగ్గిపోయిందని పేర్కొన్నారు. ఈ నిర్ణయానికి రావడంలో 'పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే' (పీఎల్ఎఫ్ఎస్)పై ఆర్థిక సర్వే ఆధారపడింది. నిరుద్యోగిత రేటు అంత తక్కువగా ఉంటే దాన్ని పూర్తి ఉద్యోగితగా అర్థశాస్త్ర సిద్ధాంతాల్లో పరిగణిస్తారు. ఆ నిర్ణయంతో ఎదురయ్యే ప్రమాదాన్ని గుర్తించి కాబోలు 2030 సంవత్సరం దాకా వ్యవసాయేతర రంగాలలో ఏటా 78.5 లక్షల ఉద్యోగాలు సృష్టించవలసిన అవసరమున్నదని ఆర్థిక సర్వే పేర్కొంది. 2030 నాటికి పనిచేసే వయసులో ఉండే జనాభా 96 కోట్లకు పెరుగుతుందని అంచనా.మరి పీఎల్ఎఫ్ఎస్, ఆర్థిక సర్వేలు వెల్లడించిన విషయాలతో ఆర్థికమంత్రి ఏకీభవిస్తారా? ఆమె మౌనం వహిస్తున్నారు. అంటే ఆ సర్వేలు వెల్లడించిన వాస్తవాలను ఆమె నిరాకరించడమే కాదూ? 'డి రెగ్యులేషన్ డ్రైవ్స్ గ్రోత్' అనే శీర్షికన ఒక అధ్యాయానికి అధ్యాయమే (5వ అధ్యాయం) ఉన్నది. ప్రస్తుత పెట్టుబడుల రేటు 31 శాతం కంటే తక్కువగా ఉన్నది. వృద్ధిరేటు 6.5 శాతం కంటే తక్కువగా ఉన్నది. ఈ మదుపుల రేటు, వృద్ధి రేటుతో స్వాతంత్ర్య శతాబ్ది (2047) నాటికి మనం అభివృద్ధి చెందుతున్న దేశంగా ఆవిర్భవించడం అసాధ్యమని ఆర్థిక సర్వే స్పష్టం చేసింది.

సరే, 'మేక్ ఇన్ ఇండియా' గురించి ప్రభుత్వం నిర్విరామంగా ఘోషిస్తూనే ఉన్నది. అయినప్పటికీ మన తయారీరంగం పురోగతి గొర్రె తోక బెత్తెడేనన్న రీతిలో ఉన్నది. ఈ రంగం ఎంతకూ సుస్థిరంగా, శీఘ్రగతిన పురోగమించడంలేదు. ఏడవ అధ్యాయం 'ఇండస్ట్రీ : ఆల్ ఎబౌట్ బిజినెస్ రిఫార్మ్స్' కొన్ని చేదు వాస్తవాలను వెల్లడించింది. ప్రపంచ వస్తూత్పత్తిలో మన వాటా 2.8 శాతం మాత్రమే. మరి చైనా వాటా 28.8 శాతం. దీన్ని బట్టి తయారీరంగంలో మనం ఎంత వెనుకబడి ఉన్నాయో అర్థమవుతుంది. జీవీఏ (గ్రాస్ వాల్యూ యాడెడ్)లో మన తయారీరంగం వాటా 2011%–%12లో 17.4 శాతం నుంచి 2023%–%24లో 14.2 శాతానికి తగ్గిపోయింది. తయారీరంగానికి అవసరమైన సమస్త యంత్రాలనూ మనం దిగుమతి చేసుకుంటున్నాం. పరిశోధన అభివృద్ధి రంగంలో మనం చేస్తున్న వ్యయం స్థూల దేశీయోత్పత్తిలో 1 శాతం కంటే తక్కువ! ఈ అవరోధాలు అన్నిటినీ అధిగమించి ముందుకు పోవడానికి మార్గం నియంత్రణల ఎత్తివేత, పరిశోధన అభివృద్ధికి భారీ మొత్తంలో నిధులు సమకూర్చడం, నవకల్పనలను ఇతోధికంగా ప్రోత్సహించడం, కార్మిక శ్రేణుల నైపుణ్యాలను మెరుగుపరచడమేనని ఆర్థిక సర్వే స్పష్టం చేసింది. మరి ఆర్థిక సర్వేకు బడ్జెట్ ఎలా ప్రతిస్పందించింది? సరికొత్త పథకాలు, కార్యక్రమాలు ప్రారంభించింది! సమస్యలు, సవాళ్లు ఉన్నాయి. ఒక ప్రభుత్వమున్నది. అయితే పాలన లోపించింది! పాలన వర్తమానంలో జరగాల్సిన వ్యవహారం కదా! ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు వివేకవంతమైన సూచనలు చేశారు. తీసుకోవాల్సిన నిర్ణయాలు, చేపట్టవలసిన చర్యలను నిష్కర్షగా చెప్పారు. మరి ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తన ఎనిమిదవ వార్షిక బడ్జెట్‌లో వాటికి సమంజసమైన రీతిలో ప్రతిస్పందించారా? లేదు. ఆర్థిక సలహాదారు వివేకవాణి మరో అరణ్యరోదనే అయింది!దసమస్యలు, సవాళ్లు ఉన్నాయి. ఒక ప్రభుత్వమూ ఉన్నది. అయితే పాలన లోపించింది!. ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు ఆర్థిక సర్వేలో వివేకవంతమైన సూచనలు చేశారు. తీసుకోవాల్సిన నిర్ణయాలు, చేపట్టవలసిన చర్యలు నిష్కర్షగా చెప్పారు. మరి ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తన ఎనిమిదవ వార్షిక బడ్జెట్‌లో వాటికి సమంజసమైన రీతిలో ప్రతిస్పందించారా? లేదు.

## మా ఇద్దరి ఆలోచనలు ఒకే రకంగా ఉంటాయి.. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై కేటీఆర్ ప్రశంసలు

మొదటి పేజీ తరువాయి

సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తుచేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శనివారం జరిగిన సిర్పూర్ కాగజ్‌నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం కోసం 400 కిలోమీటర్లు ప్రయాణం చేసి వచ్చిన పార్టీ కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. అధికారం లేకున్నా.. అర్ధ రూపాయి డబ్బులు ఇవ్వకున్నా.. కేసీఆర్ మీద ప్రేమతో 400 కిలోమీటర్లు ప్రయాణించి హైదరాబాద్ వచ్చిన ప్రతి ఒక్క సోదర సోదరీమణునికి ఏమిచ్చి రుణం తీర్చుకోగలుగుతామని అన్నారు. అందరికీ వెలుగునిచ్చే సూర్యుడు కూడా అప్పుడప్పుడు మబ్బుల చాటుకు వెళ్లొస్తాడని.. అలాగే కేసీఆర్ కూడా ప్రజల ఆశీర్వాదంతో తిరిగి అధికారంలోకి వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తుచేశారు. 2009లో శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా పది సీట్లు మాత్రమే గెలిచినా సిర్పూర్ కాగజ్ నగర్ లో కూడా గులాబీ జెండా ఎగిరిందని అన్నారు. కాగజ్ నగర్ లో ఉన్న ప్రత్యేకమైన ప్రేమతో అక్కడ ఉన్న ఏకైక పరిశ్రమ కాగజ్‌నగర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేశానని చెప్పారు. పేపర్ మిల్లును ఓపెన్ చేసేందుకు ముంబై, కలకత్తా వంటి అనేక ప్రాంతాల్లో పర్యటించి అనేక కంపెనీలను కలిసి జేకేతో మాట్లాడి పేపర్ మిల్లును తిరిగి ఓపెన్ చేయించానని తెలిపారు.

### రేవంత్ ఎన్ని ఆఫర్లు ఇచ్చినా ప్రవీణ్‌కుమార్ వెళ్లలేదు

ప్రతిపక్షంలో ఉన్న మన పార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం గురించి.. తెలంగాణ అభివృద్ధి గురించి భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ గారి ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయని తెలిపారు. అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ఇచ్చిన అనేక అవకాశాలను, పదవులను వదులుకొని బహుజన అభివృద్ధి కోసం మన పార్టీలో ఆయన చేరారని పేర్కొన్నారు. కేసీఆర్‌తోనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నమ్మారని అన్నారు.

### స్థానిక సంస్థల్లో కాంగ్రెస్‌ను ఓడించాలి

సిర్పూర్ కాగజ్ నగర్‌ను మహారాష్ట్రలో కలపమని అక్కడి బీజేపీ ఎమ్మెల్యే సోయిలేకుండా మాట్లాడుతున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. కాగజ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మనసులో ఉన్న మాట తనకు అర్థమైందని.. ఇదే విషయాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పై ఉన్న వ్యతిరేకతను ఉపయోగించుకొని వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సిర్పూర్ కాగజ్ నగర్ కార్యకర్తలు పనిచేసి అద్భుతమైన ఫలితాలను సాధించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాగజ్ నగర్ లో కమిట్మెంట్ ఉన్న నాయకులు చాలామంది ఉన్నారని తెలిపారు. కాగజ్ నగర్ నియోజకవర్గంలో ఉన్న ఏడు మండలాల్లో గులాబీ జెండా ఎగరాలని ధీమా వ్యక్తం చేశారు.

## ఆప్ ఓటమి.. కాంగ్రెస్ చతికిల.. విపక్షాల ఐక్యత సున్నా!

మొదటి పేజీ తరువాయి

### మొదటి నుంచీ పిల్లీఎలుక వైరమే!

అవినీతి వ్యతిరేక ఉద్యమం ద్వారా దిల్లీ ఎన్నికల్లో విజయం సాధించిన ఆమ్ ఆద్మీ పార్టీకి, కాంగ్రెస్‌కు మధ్య మొదటి నుంచీ పిల్లి-ఎలుక వైరమే. 2013లో తొలిసారి ఆమ్ ఆద్మీ పార్టీ అధికారం చేపట్టింది కూడా కాంగ్రెస్ అధికారాన్ని కూలదోసే! ఆ ఎన్నికల్లో 28 సీట్లు గెలుపొందిన ఆమ్‌ఆద్మీ పార్టీ.. అదే కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం గమనార్హం. అయితే 49 రోజులకే ఆ ప్రభుత్వం కుప్పకూలింది. మళ్లీ 2015 ఎన్నికల్లో ఏకంగా 67 సీట్లలో, 2020 ఎన్నికల్లో 62 సీట్లతో వరుస ఘన విజయాలు సాధించింది. ఆయా ఎన్నికల్లో భాజపా రెండో స్థానంలో నిలవగా.. కాంగ్రెస్ మూడో స్థానానికి పరిమితమైంది. ఒక్క దిల్లీలోనే కాదు పంజాబ్‌లోనూ కాంగ్రెస్‌ను కూలదోసి ఆప్ అధికారంలోకి వచ్చింది. అంటే రెండు చోట్లా కాంగ్రెస్ ప్రభుత్వాలకు గండి కొట్టింది ఆమ్ ఆద్మీనే.

### ఒక చోట కలసి.. ఇంకోచోట కలహం

2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు భాజపా విజయాన్ని అడ్డుకోవడమే లక్ష్యంగా ఇండియా కూటమి ఏర్పడింది. ఆ ఎన్నికల్లో భాజపా వ్యతిరేక పార్టీలన్నీ జట్టుకట్టాయి. దిల్లీలో కాంగ్రెస్, ఆప్ కలిసి పోటీ చేశాయి. అయినా ఏడుకు ఏడు సీట్లూ భాజపా ఖాతాలోనే పడ్డాయి. పంజాబ్‌లో మాత్రం మళ్లీ వేర్వేరుగా పోటీ పడ్డాయి. అక్కడ ఈ రెండు పార్టీల మధ్యే ప్రధాన పోటీ నడిచింది. కాంగ్రెస్- 7, ఆప్-3 స్థానాలు గెలుచుకున్నాయి. మళ్లీ హరియాణాలో 10 స్థానాలకు గానూ రెండు పార్టీలు కలిసి పోటీ చేశాయి. ఇక్కడ భాజపా, ఇండియా కూటమి పార్టీలు ఐదేసి స్థానాలు గెలుపొందాయి. అక్కడికి కొన్ని రోజులకే జరిగిన హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారానికి దూరం చేసి భాజపా విజయం సాధించడం గమనార్హం.

ఇండియా కూటమిలో ఆప్, కాంగ్రెస్ మాత్రమే కాదు.. ఇతర పార్టీలదీ అదే వైఖరి. కేరళలో కాంగ్రెస్, సీపీఎం నేతృత్వంలోని కూటముల మధ్యే పోటీ నడిచింది. పశ్చిమ బెంగాల్‌లో వచ్చేసరికి అవే రెండు పార్టీలు కలిసి పోటీ చేశాయి. ఇండియా కూటమిలో భాగమైన తృణమూల్ కాంగ్రెస్ వేరుగా పోటీ చేసింది. తాజాగా దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే సీన్ రిపీట్ అయ్యింది. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత ఓ దశలో ఇండియా కూటమిలో కాంగ్రెస్ ఉండకూడదన్న డిమాండ్‌ను సైతం ఆప్ తెరపైకి తీసుకొచ్చింది. ఈ ఘటన ఈ రెండు పార్టీల మధ్య వైరాన్ని పెంచిందనే చెప్పాలి. కూటమిలోని పార్టీలైన సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్.. ఆమ్ ఆద్మీకి జైకొట్టాయి. కాంగ్రెస్‌ను ఒంటరిగా వదిలేశాయి.

### మళ్లీ కలిసుంటే..?

దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల శాతాన్ని ఒకసారి గమనిస్తే.. భారతీయ జనతా పార్టీ దాదాపు 46 శాతం ఓటింగ్‌తో అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఆమ్ ఆద్మీకి 43 శాతం ఓటింగ్ వచ్చింది. కాంగ్రెస్‌కు సైతం 6 శాతం ఓట్లు పోలయ్యాయి. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో వీరిద్దరూ కలిసి పనిచేసి ఉంటే ఫలితం ఇంకోలా ఉండేదని విశ్లేషకులు అంటున్నారు. 'ఇంకా కొట్టుకుంటూ ఉండండి' అంటూ ఒమర్ అబ్దుల్లా వంటి ఇండియా కూటమి నేతలు అసహనం వ్యక్తంచేయడమూ విపక్షాల అనైక్యతకు అద్దం పడుతోంది. ఓ విధంగా ఇదే అనైక్యత భాజపాకు వరంగానూ మారుతోంది. అలాగని భాజపా సొంత బలాన్ని కొట్టిపారేయలేమని, పోరాట స్ఫూర్తిని తక్కువ చేయడానికి లేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## దిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కార్: కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్: దిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా భారీ విజయం దిశగా దూసుకెళ్తోంది. ఈ ఫలితాలపై కేంద్ర మంత్రి, భాజపా తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి స్పందించారు. 27 ఏళ్ల తర్వాత దిల్లీలో భాజపా అధికారంలోకి వస్తోందని సంతోషం వ్యక్తం చేశారు. అక్కడ డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడబోతుందని పేర్కొన్నారు. "దిల్లీ ఓటర్లకు శుభాకాంక్షలు. అద్భుతమైన విజయాన్ని దిల్లీ ప్రజలు ఇచ్చారు. దక్షిణ భారతదేశంలో భాజపాకు మంచి వాతావరణం ఉంది. కర్ణాటక, తెలంగాణలోనూ మా పార్టీ అధికారంలోకి వస్తుంది. భారాస తరహాలోనే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అన్ని వర్గాలను మోసం చేసింది. కాంగ్రెస్ పార్టీ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతోంది. బీసీలను అవమానిస్తూ.. అన్యాయం చేస్తున్నారు. బీసీల్లో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది" అని కిషన్ రెడ్డి అన్నారు.

## మేధావి వర్గం ఓట్లు భాజపాకే: బండి సంజయ్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: దిల్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా దూసుకెళ్తుండటంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. దిల్లీ ప్రజలు చీపురుతో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారన్నారు. "ప్రజాస్వామ్య బద్ధమైన పాలనను దిల్లీ ప్రజలు కోరుకున్నారు. అవినీతి, కుంభకోణాలు, జైలు పార్టీలు వద్దు అనుకున్నారు. దిల్లీలో కాషాయ జెండా ఎగురుతుందని ముందు నుంచి ఊహించిందే. మేధావి వర్గం అంతా మా పార్టీకే ఓటు వేశారు. తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తాం. రాష్ట్రంలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో భాజపా విజయం సాధిస్తుంది. రాష్ట్రంలోని మేధావి, ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు ఆలోచించి ఓటు వేయాలి. శాసనసభలో మీ సమస్యలపై ప్రశ్నించేది భాజపా ఒక్కటే" అని బండి సంజయ్ అన్నారు.

## నిన్న వరంగల్ డీటీసీ అరెస్టు.. నేడు డీటీఓపై బదిలీ వేటు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: వరంగల్ రవాణా శాఖ కార్యాలయ ప్రక్షాళనపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. నిన్న డీటీసీ శ్రీనివాస్ ఇళ్లల్లో ఏసీబీ దాడులు, అరెస్టు తర్వాత మరో అధికారిపై చర్యలు తీసుకుంది. తాజాగా వరంగల్ డీటీఓ లక్ష్మిపై బదిలీ వేటు వేసింది. హైదరాబాద్‌లోని కమిషనర్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశించింది. ఎంవీఐ శోభన్ బాబును వరంగల్ ఇంఛార్జ్ డీటీఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఉమ్మడి వరంగల్ జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ (డీటీసీ) పుప్పాల శ్రీనివాస్ ఇళ్లల్లో అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించి ఆదాయానికి మించి ఆస్తులున్నాయని గుర్తించి అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

## కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నరు : కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని బీఆర్ఎస్ నేత కేటీఆర్ అన్నారు. వికారాబాద్ జిల్లా నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాబోయే పది పదిహేను రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో ఆరు జడ్పీటీసీలు ఉన్నాయని.. గెలిచే అభ్యర్థులకే టికెట్ ఇస్తామన్నారు. టికెట్ ఎవరికి వచ్చిన అందరూ కలిసికట్టుగా పనిచేసే గులాబీ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల్లో బీఆర్ఎస్‌కు అనుకూలమైన వాతావరణం ఉందని.. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారన్నారు.

బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఐకమత్యంతో పని చేయాలని.. లేకుంటే నష్టపోతామన్నారు. మెతుకు ఆనంద్ కూడా అసంతృప్తులను దగ్గర తీసుకోవాలని.. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల గుండెల్లో ఉందన్నారు. ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు, తొమ్మిది మంది బీజేపీ ఎంపీలు తెలంగాణకు తెచ్చింది గుండు సున్నా అని విమర్శించారు. వికారాబాద్ నియోజకవర్గంలోని ఆరు మండలాలు, ఒక మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరేసి మన సత్తా చూపించాలన్నారు. సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకొని గెలుపు గుర్రాలకు టికెట్ ఇచ్చేలా మెతుకు ఆనంద్ చూడాలన్నారు. అసంతృప్తులను బుజ్జగించాలని.. ప్రత్యేకంగా అబ్జర్వర్‌లను పంపి స్థానిక పరిస్థితులను బీఆర్ఎస్ కేంద్ర నాయకత్వం సమీక్షిస్తుందన్నారు. వికారాబాద్ జిల్లా పరిషత్, వికారాబాద్‌లోని అన్ని మండల పరిషత్‌లపై గులాబీ జెండా ఎగురవేయాలని కోరారు.

## ఢల్లీ బిజెపికి పట్టం కట్టిన ప్రజలు



27 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో అధికారలోకి భారతీయ జనతా పార్టీకి ఢల్లీ ప్రజలకు పట్ట గట్టడంపై గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం మాజీ మండల అధ్యక్షుడు నరసింహులు హర్షం వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢల్లీ నుండి గల్లీ దాకా భారతీయ జనతా పార్టీ గల్లి గల్లిన రెపరెప లాడుతున్నాయని, తెలంగాణలో కూడా స్థానిక ఎన్నికలలో బిజెపి గెలవబోతుందని జోస్యం చెప్పారు. ఇందులో ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్, కౌన్సిలర్స్, మున్సిపల్ చ్కెర్మన్లు, ప్రతి ఎన్నికలలో పోటీచేసి తెలంగాణలో బిజెపి గట్టిగా పోటీస్తుందని మాజీ మండలాధ్యక్షుడు నరసింహులు అన్నారు.

# తల్లిదండ్రులకు కడుపు కోత మిగులుస్తున్న

# ఈ చావులు ఏ ఖాతాలో ?

**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి**

కోరుట్ల కు చెందిన యువకుడు వేముల పృథ్వీరాజ్ దుబాయిలో ఆత్మహత్య చేసుకున్నాడు. అతని తల్లి దండ్రులు వేముల ధర్మరాజు విజయ లకు తీరని శోకం మిగిల్చి పోయాడు. అక్కా చెల్లెళ్ల తోడు విడిచి పోయాడు.ఫిబ్రవరి 3 వ తేదీన దుబాయిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న పృథ్వీ ఆత్మహత్యకు బెట్టింగ్ వ్యసనం కారణం.

అతడు దుబాయి వెళ్ళక ముందు ఇండియాలో ఈ బెట్టింగ్ వ్యసనానికి అలవాటు పడ్డాడు.

హైద్రాబాద్ లో ఉద్యోగం చేస్తూ,వచ్చిన జీతంతో పాటు స్నేహితుల దగ్గర తెలిసిన వారి దగ్గర అప్పులు చేస్తూ ఈ ఆన్ లైన్ బెట్టింగ్ లకు అలవాటు పడ్డాడు.అనారోగ్యంతో ఉన్న తండ్రి భాధలు కూడా లెక్కచేయకుండా డబ్బులన్నీ నాశనం చేసాడు.

### ఈ వ్యసనాలను ప్రభుత్వాలు ఆపలేవా?

క్రిప్టో కరెన్సీ, ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, గంజాయి వీడ్స్, డ్రగ్స్, ఆన్ లైన్ ప్లే కార్డ్స్, ఆన్ లైన్ కాసినో ఇలా లెక్క లేనన్ని యాప్స్ యువతను ఈ మత్తులోనికి దించి ప్రాణాలు తీస్తున్నాయి.

మొదట సరదాగా మొదలు పెట్టిన ఈ యాప్స్ వ్యసనంగా మారి యువత జీవితాలను అర్ధాంతరంగా ముగిస్తున్నాయి.

### ప్రభుత్వాలు ఈ పాపాన్ని ఆపలేవా?

అందుబాటులో ఉండే ప్రతి దానికి మనిషి ఆశపడుతుంటాడు. పొందాలనుకుంటాడు.

ఏది మంచో, ఏది చెడో తెలుసుకునే జ్ఞానం ఉండదు. కొద్దో గొప్పో ఈ జ్ఞానం ఉన్నా, స్వయం నియంత్రణ లేని వయస్సు ఈ కూపం లోనికి నెట్టి వేస్తుంది.



చదువు కొరకు పిల్లలు దూరంగా ఉండడం వల్ల లభించిన స్వేచ్ఛను పిల్లలు దుర్వినియోగ పరుచుకుంటున్నారు.జీవన పోరాటంలో మునిగి పోయిన తల్లిదండ్రులు పిల్లల నడవడికను గమనించే సమయం లేక,ఓపిక లేక పిల్లల్ని అలా వదిలేస్తున్నారు.ఇక ప్రభుత్వం కూడా అధికార పోరాటంలో మునిగి తేలడం, ఈ సమాజ విద్రోహ యాప్ లను పట్టించుకోకపోవడం అసలు సమస్య.టెక్నాలజీని వాడుకుని సంఘ విద్రోహ చర్యలకు పాల్పడుతున్న ఈ రాకెట్ లు యువత జీవితాలను నాశనం చేస్తున్నాయి.ప్రతి కాలంలో మంచి శక్తులు, దుష్ట శక్తులు ఉంటాయి. దుష్ట శక్తులను దునుమాడడం ప్రభుత్వ భాధ్యత.

మధ్యలో హక్కుల సంఘాల అర్థం లేని వాదనలు కూడా ప్రభుత్వ నిర్ణయాలను అడ్డుకుంటున్నాయి. ప్రభావితం చేస్తున్నాయి. ఆధునిక భావాల పేరుతో, జీవించే హక్కు పేరుతో భాధ్యత లేని ప్రజా సంఘాలు సమాజ ప్రవర్తనా నియమావళిని తుత్తునియలు చేస్తున్నాయి.

ప్రభుత్వాలు కూడా ప్రగతి శీల భావాల ఉచ్చులో పడి బుజ్జగింపు పథకాలకు అలవాటు పడ్డాయి. ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుని, సాంకేతిక నియంత్రణతో ఈ అరాచక యాప్ లను ఆపాలి. అందుబాటులో ఉండే ప్రతి చెడు అలవాటు పడడం సహజం. నీరు పల్లమెరుగు అన్నట్టు మనస్సు బలహీనతల వైపు పయనించడం మనిషి నైజం.

### ఈ ఉపద్రవం ఆపేది పోలీసులేనా?

ఈ చట్ట వ్యతిరేక పనులు ఆపడం పోలీసుల పని.. అని అనడం తప్పు.ప్రభుత్వ నిర్ణయాలను అమలు చేసేది పోలీసులు.శాంతి భద్రతలను రక్షించడం పోలీసుల భాధ్యత.ఆంధ్ర ప్రదేశ్



ప్రభుత్వం వారుణి వాహిని పథకం పేరుతో సారాయి అమ్మకాన్ని అమలు చేసినపుడు,నక్సలైట్లు సారాయి అమ్మకాలను అడ్డుకుంటే సారాయి కాంట్రాక్టర్లను బెదిరిస్తే, చట్ట ప్రకారం వేలంలో సారాయి అమ్మకాల అనుమతి పొందిన కాంట్రాక్టర్లకు మద్దతుగా, ప్రభుత్వ ఆదేశాలనుసరించి పోలీస్ స్టేషన్లో సారాయి అమ్మకాలు చేసింది పోలీసులు.అదే ప్రభుత్వం మధ్య నిషేదం ప్రవేశ పెడితే ఇదే పోలీసులు కఠినంగా ప్రభుత్వ ఆజ్ఞలు అమలు చేసారు. మద్యం అమ్మకం దారులను,అక్రమ మద్యం సరఫరాను నియంత్రించారు. అక్రమార్కులను అడ్డుకున్నారు ఈ బెట్టింగ్ యాప్ లను నిషేధిస్తూ ప్రభుత్వం తగిన చట్టాలు చేసి వాటి అమలు కొరకు సాంకేతికతను అందుబాటులో ఉంచడం ప్రభుత్వ భాధ్యత.అప్పుడు పోలీసులు కూడా ఈ యాప్ ల భరతం పడతారు. వ్యక్తులకు నాయకులకు అంగ రక్షకులుగా, పండగల పబ్బాల రక్షణకు, ఎన్నికల నిర్వహణలో రక్షణకు, మొత్తం శాంతి భద్రతల రక్షణకు పోలీసులను ఉపయోగించడం వల్ల విపరీత పని ఒత్తిడి కలుగుతున్న విషయం సమాజం గమనించి, పోలీసులకు తోడుగా ఉండాలి. ప్రతి పనికి పోలీసులే. పోలీసులు లేకుండా ప్రభుత్వాలు నడిచే పరిస్థితి లేదు.

### మిగతా ప్రభుత్వ ఉద్యోగులకు భాధ్యత లేదా?

ప్రభుత్వ ఉద్యోగం అంటే ఫ్యాన్ క్రింద కూర్చోవడం, బల్ల క్రింద చేయి పెట్టడం అని అందరూ భావిస్తారు.ఉద్యోగ భద్రత ఉంటుందని అనుకుంటారు. సమాజ భద్రత భాధ్యత మరచిపోతుంటారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కూడా పౌరుడే. ఆ ఉద్యోగి కి ఏ సమస్య వచ్చినా పోలీసుల శరణు వేడాల్సిందే.శాంతి భద్రతల సమస్య మాది కాదు, అది పోలీసుల భాధ్యత అని ప్రభుత్వ ఉద్యోగి భావించకూడదు. తన ఉద్యోగ పరిధి కేవలం తన డిపార్ట్ మెంట్ వరకు మాత్రమే అనుకొని, చిన్ని నా పొట్టకు శ్రీ రామ రక్ష అనుకుంటూ చిరతలు వాయించకూడదు.

సమాజంలో తిరుగాడుతున్న సంఘ విద్రోహ శక్తుల పట్ల ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పోలీసులకు సమాచారం అందించి సహకరించాల్సిన విధ్యుక్త ధర్మం ప్రతి ప్రభుత్వ ఉద్యోగిది.

### తల్లిదండ్రులే నిజమైన సంస్కర్తలు

సమాజ నడకకు, సమాజ నిర్మాణానికి కుటుంబ వ్యవస్థ కీలకం.

డబ్బు ప్రధానంగా మారిన ఈ ఆర్థిక వ్యవస్థలో ప్రతి వ్యక్తీ డబ్బు చుట్టూ తిరుగుతున్నాడు. డబ్బుంటే అన్నీ ఉన్నట్టే అని మాయలో పడ్డాడు. ఇలా తమ పిల్లలు ప్రాణాలు తీసుకొని తల్లిదండ్రుల ఆశలు అడియాశలు చేస్తుంటే కుప్ప కూలిపోతున్నారు.వ్యక్తిత్వం కోల్పోయిన యువత సంపాదించే డబ్బులు సుఖాలు ఇస్తాయని భ్రమలో బ్రతుకుతున్న వారు, మనః శాంతిని కోల్పోయి నిర్జీవమవుతున్నారు.

### కుటుంబ క్రమశిక్షణ కీలకం

తల్లిదండ్రులు డబ్బు అనే ఎండ మావుల చుట్టూ తిరగడం ఆపాలి. తమ పిల్లల చుట్టూ తమ చూపులు తిప్పాలి.మమతల విలువ, బంధాల విలువ నేర్పాలి.కుటుంబం సమాజం దేశం పట్ల భాధ్యత నేర్పాలి.ఒక మంచి కుటుంబం మంచి సమాజాన్ని నిర్మిస్తుంది.వ్యక్తి నిర్మాణం ప్రధానమని గ్రహించాలి.మన పిల్లల్ని మనమే తీర్చి దిద్దాలి.శీల రహిత వ్యక్తులు శీల రహిత సమాజానికి ఇరుసులుగా మారతారు.సమాజ గమనానికి,శాంతి భద్రతలకు అవరోధంగా మారుతున్న దుష్ట శక్తులకు దుష్ట ఆలోచనలకు ఇరుసులుగా మారుతున్న ఈ ఆన్ లైన్ అపారాధకుల పాలిట బ్రహ్మాస్త్రం లాంటి చట్టాలను రూపొందించాలి.స్థూలంగా ఇది ప్రభుత్వ భాధ్యత.సమాజ చోధక శక్తి ప్రభుత్వం.ప్రభుత్వాలు ఈ అపరాధ శక్తులను ఆపాలి.ఈ కడుపు కోతలు ఆపాలి.

పుష్ప 2 సినిమా బెనిఫిట్ షో తొక్కిసలాటలో చనిపోయిన మహిళ లాంటివే ఈ బెట్టింగ్ విగత ప్రాణాలు.ప్రభుత్వం ఫోకస్ చేసిన ప్రతి అంశం ప్రాధాన్యత సంతరించుకుంటుంది.ప్రభుత్వాలు ఈ అక్రమార్కుల కుట్రలు నుండి బెట్టింగ్ రాకాసురుల నుండి యువతను కాపాడాలని ప్రజలు మౌనంగా వేడుకుంటున్నారు


## ఆరోపణలు చేసి తప్పించుకోవడం కుదరదు

# ఆధారాలు చూపకపోతే శిక్షార్హుడే

**ఆకుల రంజిత్,కరపత్రం ప్రతినిధి**

**న్యాయవాది బోయిని సత్యనారాయణ**

దేశంలో రాజకీయ నాయకులకు భాధ్యత లేకుండా పోయిందని, ఆరోపణలు చెయ్యడం,బురద జల్లడం ఒక ఫ్యాషన్ గా మారింది.ఎదుటి వారి మీద, ఎదుటి పక్షం మీద ఆరోపణలు చెయ్యడం చెల్లదు,ఆ ఆరోపణలకు ఆధారాలు చూపకపోతే చట్టరీత్యా విచారణ ఎదుర్కోవాల్సి ఉంటుంది.ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఎసిబి నోటీసులు జారీ చేసింది.ఢిల్లీ ఎన్నికల ఓటింగ్ అనంతరం ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు బిజెపి పై ఆరోపణలు చేసారు.గెలవబోయే ఆప్ పార్టీ ఎమ్మెల్యేలను కొనడానికి ఒక్కొక్కరికి 15 కోట్ల రూపాయలు ఇవ్వడానికి బిజెపి నాయకులు ఎర వేస్తున్నారని,ఇలా 7 గురు ఎమ్మెల్యే అభ్యర్థులకు ఫోన్లు చేసారని సంజయ్ సింగ్, కేజ్రీవాల్ మొన్న పోలింగ్ అనంతరం ఆరోపణలు చేసారు.ఈ పొలిటికల్ స్టేట్ మెంట్ పై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ స్పందించారు. ఇంత పెద్ద ఎత్తున డబ్బు ఎర చూపడం అవినీతి క్రింద శిక్షార్హమైన నేరమని, ఇంత పెద్ద మొత్తంలో 100 కోట్ల రూపాయల మేరకు డబ్బు ఎక్కడ




దాచిపెట్టారో,ఎవరు దాచిపెట్టారో విచారణ చెయ్యవల్సిందిగా ఆదేశించారు.ఎల్జి ఆదేశాల మేరకు ఎసిబి అధికారులు ఆరోపణలు చేసిన ఆప్ పార్టీ నేతలకు నోటీసులు జారీ చేసారు.డబ్బు ఎర వేసిన వారి వివరాలు ఇవ్వమని కేజ్రీవాల్ తదితర ఆప్ నాయకుల ఇంటికి వెళ్లి నోటీసులు జారీ చేసారు.ఈ సంఘటన సంచలనంగా మారింది.ఇలా ఆరోపణలు చేసిన వారు తగిన సాక్ష్యాలు చూపాల్సి ఉంటుందని, ఆధారాలు చూపకపోతే భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 227,228,236 ప్రకారం శిక్షార్హులని కోరుట్ల ప్రముఖ న్యాయవాది శ్రీ బోయిని సత్యనారాయణ గారు కరపత్రం తో అన్నారు.నోటి మాటగా ఆరోపణలు చేసినా, రాత పూర్వక ఆరోపణలు చేసినా చట్టరీత్యా నేరమని అన్నారు.ఆధారాలు చూపక ఆరోపణలు చేసి పారిపోలేరని సత్యనారాయణ గారన్నారు.దీన్ని ఇంగ్లీష్ లో షూట్ అండ్ స్కూట్ అని అంటారని స్పష్టం చేసారు.తప్పుడు ఆరోపణల తీవ్రతను బట్టి శిక్ష ఉంటుందని, సాధారణ ఆరోపణలకు 5 సం. ల జైలు శిక్ష తో పాటు జరిమానా, తీవ్ర ఆరోపణలకు 10 సం. ల వరకు జైలు శిక్ష తో పాటు జరిమానా విధించే అవకాశముందని శ్రీ బోయిని సత్యనారాయణ గారు స్పష్టం చేసారు.నిన్న ఒక సమావేశంలో ఈ విషయం పై జరిగిన చర్చలో కరపత్రం అడిగిన ఈ అంశంపై శ్రీ సత్యనారాయణ గారు చట్టం సంబంధిత చట్ట పై వివరణ ఇచ్చారు.రాజకీయాల్లో ఈ నిరాధార ఆరోపణలతో ప్రజలను తప్పుదారి పట్టించి పబ్బం గడుపుకునే ధోరణికి అడ్డుకట్ట పడాల్సిన అవసరముందని అందరి అభిప్రాయం.

## అడ్రియాల లాంగ్వాలు ప్రాజెక్టు ని సందర్శించిన మంథని కోర్ట్ జడ్జి

**కరపత్రం రామగిరి ప్రతినిధి, ఫిబ్రవరి 8.**

మంథని కోర్టు జడ్జి యం. స్వాతి అడ్రియాల లాంగ్వాలు ప్రాజెక్టు ని సందర్శించటం జరిగింది వారికి ప్రాజెక్టు ఆఫీసర్ కె. నాగేశ్వర్ రావు పుష్ప గుచ్చంతో సాదరంగా ఆహ్వానం పలికినారు. అలాగే వారికి అడ్రియాల లాంగ్ వాల్ మైన్ యొక్క విశిష్టత మరియు మైన్ యొక్క పనితీరును



వివరించటం జరిగింది. తదనంతరం యం. స్వాతి అడ్రియాల మైన్ అండర్ గ్రౌండ్ లో లాంగ్వాల్ యంత్రాల పనితీరు నీ సందర్శించినారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీరు ఆర్. యాదయ్య మరియు ఆర్ జి త్రీ సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీర్ పాల్గొన్నారు

## అస్థి పన్నుల వసూళ్లలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం లో జమ్మికుంట


**– సంతోషం వ్యక్తం చేసిన మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయజ్**

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట: ఫిబ్రవరి 8..**

రాష్ట్రంలో మున్సిపాలిటీల ఆస్తి పన్ను లలో రాష్ట్ర స్థాయిలో మొదటి వరుస సాధించినందుకు మాజీ మున్సిపల్ ఛైర్మెన్, వైస్ చైర్మన్ పాలక వర్గానికి, మున్సిపాలిటీ ప్రజలకు , పాత్రిక మిత్రులకు మున్సిపల్ కమిషనర్ ముహమ్మద్ అయాజ్ ధన్యవాదాలు తెలిపారు.



శనివారం జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో ముందు వరుసలో నిలిచామని ఆయన అన్నారు. 12.5 జి డి పి సాధించము, 15 వ 16వ ఆర్థిక సంఘం నిధులకు అర్హత సాధించమ్ము. జమ్మికుంట మున్సిపాలిటీలో ఇంకా పన్నులు చెల్లించె వారు ఉన్నారని వచ్చే నెల చివరి వరకు పూర్తిస్థాయిలో పన్నుల వసూళ్లు చేయాలని కమిషనర్ ఆయాజ్ అన్నారు.మార్చ్ నెల చివరి వరకు వంద శాతం వసులు చేయాలని చెప్పినారు. పన్నుల వసూళ్లకు సహకరిస్తున్న మున్సిపల్ మాజి చైర్మన్, వైస్ చైర్మన్, పాలక వర్గానికి, పట్టణ ప్రజలకు, మున్సిపల్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



PROPERTY TAX-I 2024-25 (TOP 10 ULBs) - % of collection (Rs. in Cr)

| Sl.No | Name of the ULB | Demand | Collection | Balance | % of Collection |
|---|---|---|---|---|---|
| 1 | Jammikunta | 3.15 | 2.45 | 0.70 | 77.78% |
| 2 | Waddepalle | 0.97 | 0.69 | 0.28 | 71.13% |
| 3 | Korutla | 5.05 | 3.50 | 1.55 | 69.31% |
| 4 | Sircilla | 6.28 | 4.35 | 1.93 | 69.27% |
| 5 | Huzurabad | 2.65 | 1.83 | 0.82 | 69.06% |
| 6 | Narsapur | 3.74 | 2.44 | 1.30 | 65.24% |
| 7 | Siddipet | 17.73 | 11.44 | 6.29 | 64.52% |
| 8 | Bollaram | 16.19 | 10.38 | 5.81 | 64.11% |
| 9 | Narayankhed | 2.66 | 1.70 | 0.96 | 63.91% |
| 10 | Metpalli | 3.96 | 2.51 | 1.45 | 63.38% |

PROPERTY TAX-I 2024-25 (BOTTOM 10 ULBs) - % of collection (Rs. in Cr)

| Sl.No | Name of the ULB | Demand | Collection | Balance | % of Collection |
|---|---|---|---|---|---|
| 1 | Zaheerabad | 25.94 | 4.61 | 21.33 | 17.77% |
| 2 | Nakrekal | 7.09 | 1.36 | 5.73 | 19.18% |
| 3 | Tandur | 10.62 | 2.04 | 8.58 | 19.21% |
| 4 | Sadasivapet | 11.59 | 2.38 | 9.21 | 20.53% |
| 5 | Jalpally | 24.55 | 5.55 | 19.00 | 22.61% |
| 6 | Nalgonda | 48.40 | 11.25 | 37.15 | 23.24% |
| 7 | Kalwakurthy | 7.45 | 1.79 | 5.66 | 24.03% |
| 8 | Miryalaguda | 21.80 | 5.47 | 16.33 | 25.09% |
| 9 | Wanaparthy | 11.94 | 3.01 | 8.93 | 25.21% |

## నల్లవల్లి ప్యారా నగర్ డంపు యార్డు కు వ్యతిరేఖంగా ఉద్యమం చేస్తున్న నల్లవల్లి గ్రామస్తులకు మద్దతు

- మద్దతు తెలిపిన ప్రముఖ సామాజిక ఉద్యమ నాయకులు
- మెట్టు శ్రీధర్ నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు
- చెన్నంశెట్టి ఉదయ్ కుమార్

రాష్ట్ర కార్యదర్శి యువజన సంఘాల సమితి తెలంగాణ రాష్ట్రం

కరుణాకర్ మండల ప్రధాన కార్యదర్శి గుమ్మడిదల మండల అంబేద్కర్ యువజన సంఘం

**కరపత్రం దినపత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి, ప్యారా నగర్ గ్రామాల సమీపంలో ఏర్పాటు చేస్తున్న డంపుయార్డు కు వ్యతిరేఖంగా గ్రామస్తులు చేస్తున్న పోరాటానికి నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్, తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి కార్యదర్శి చెన్నంశెట్టి ఉదయ్ కుమార్, గుమ్మడిదల మండల అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కర్ణాకర్, సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది జి.హెచ్.ఎం.సి పరిధిలోని చెత్తను ఇక్కడ తరలించి మా గ్రామాల పచ్చటి పాడి పంటలను పాడు చేసే నిర్ణయాన్ని వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని ఈ సందర్భంగా గ్రామస్తులు ముక్తకంఠంతో తీవ్ర ఆవేదనతో కోరడం జరిగింది, మెట్టుశ్రీధర్ మాట్లాడుతూ ఇప్పటికే పటాన్ చెరు నియోజక వర్గం కాలుష్యకంపెనీలతో సతమతమవుతుందని అనేక గ్రామాలలో మైనింగ్ పేరుతో కొండలను తవ్వి పర్యావరణానికి తీవ్ర నష్టం చేస్తున్నారని ఇదిచాలదన్నట్టు కొత్తగా డంపు యార్డు ఏర్పాటు చేసి ప్రజలను వివిధ గ్రామాలను వివిధ గ్రామాలలో పచ్చటి పాడి పంటలను పశు సంపదను పక్షులను ఇబ్బందులకు గురిచేయడం అత్యంత విడ్డూరమైన చర్యగా భావిస్తూ జి.హెచ్.ఎం.సి కి ఎటువంటు సంబధం లేని ప్రాంతంలో ఆ చెత్తను డంపు చేయడం సరికాదని మెట్టుశ్రీధర్ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది, అడవికి మధ్యలో ఆ ప్రాంతం ఉండటం వల్ల ఈ దంపు యార్డు నిర్మాణం ప్రజలకే కాదు వన్య ప్రాణులకు పర్యావరణానికి నష్టం కలిగించే అవకాశం ఉందని వారు అభిప్రాయపడటం జరిగింది. ఇప్పటికైనా ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ముక్త కంఠంతో వారి ఆవేదనను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఈ నిరసన కార్యక్రమం ద్వారా అభిప్రాయపడటం జరిగింది. గ్రామ రైతులు గ్రామ ప్రజలు యువజన సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు ఈ ఉదంతాన్ని దృష్టిలో పెట్టుకొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామాలకు న్యాయం చేయాలని పచ్చటి అడుగులను పరిరక్షించాలని పర్యావరణాన్ని కాపాడాలని మరోసారి విజ్ఞప్తి చేస్తూ లేనియెడల న్యాయపరమైనట్లు పోరాటానికి శ్రీకారం చుట్టి సామాజిక ఉద్యమం ద్వారా సమస్యకు పరిష్కారాన్ని సాధించుకుంటామని ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆంటిమెంట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల రాష్ట్ర కార్యదర్శి చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ అంబేద్కర్ యువజన సంఘం జనరల్ సెక్రెటరీ కరుణాకర్

కరపత్రం తెలుగు దిన పత్రిక
ఆదివారం ఫిబ్రవరి 09 2025

## పరిపాటి వేణుగోపాల్ రెడ్డి దశదినకర్మలో పాల్గొన్న వీణవంక నాయకులు..



**కరపత్రం ప్రతినిధి, హైదరాబాద్/ వీణవంక, ఫిబ్రవరి 8.**
వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పరిపాటి వేణుగోపాల్ రెడ్డి ఇటీవలే మరణించగా, శనివారం హైదరాబాద్ లోని వారి స్వగృహంలో దశదినకర్మ జరుగగా, వీణవంక నాయకులు పలువురు కార్యక్రమంలో పాల్గొని, పరిపాటి వేణుగోపాల్ రెడ్డి చిత్రపటానికి, పూలమాలవేసి, నివాళులర్పించారు. ఈ దశదినకర్మలో కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పరిపాటి రవీందర్ రెడ్డి రిటైర్డ్ జిల్లా అటవీశాఖ అధికారి, పరిపాటి లక్ష్మారెడ్డి సీనియర్ న్యాయవాది, నిరంజన్ రెడ్డి రిటైర్డ్ రెవిన్యూ శాఖ , పాత్రికేయులు అనిల్ రెడ్డి , అంజి గౌడ్, వెన్నంపల్లి నారాయణ, సగర సంఘం జిల్లా అధ్యక్షులు దేవునూరి శ్రీనివాస్,సీనియర్ బిజెపి నాయకులు పెద్ది మల్లారెడ్డి,మాజీ ఉపసర్పంచ్ మ్యాకల సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చల్లూరు లో ఇసుక ట్రాక్టర్ పట్టివేత.. యజ మానిపై కేసు నమోదు...

**– వీణవంక ఎస్సై తోట తిరుపతి.**



**కరపత్రం ప్రతినిధి, వీణవంక, ఫిబ్రవరి 8.**
వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన మామిడి మొండయ్య, శనివారం ఉదయం ఎలాంటి అనుమతులు లేకుండా, మానేరు తీరం నుండి ఇసుకను ట్రాక్టర్లో అక్రమంగా తరలిస్తుండగా, పోలీసులు పట్టుకొని, పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని,వీణవంక ఎస్సై తొట తిరుపతి తెలిపారు.

## జిన్నారం మండలం కొడకంచి ఆదినారాయణ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మైనంపల్లి హనుమంతరావు

**ఆంజనేయులు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**
**దమ్మ గోని రవీందర్ గౌడ్ తాజా మాజీ ఎంపీపీ జిన్నారం మండలం**
**బొల్లారం చంద్రారెడ్డి**
**దాసరి శ్రీకాంత్ రెడ్డి**
**వడ్డే కృష్ణ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిన్నారం మండలం**
**జిన్నారం మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్**



**కోరబోయిన నరేష్ యువజన నాయకుడు కాంగ్రెస్ పార్టీ**

**కరపత్రం దినపత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం కొడకంచి జాతర ఉత్సవాల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హనుమంతరావు ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీ ఆదినారాయణ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా





వ్యవస్థాపక ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు రామోజీరావు, బొల్లారం మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి'లు ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం గ్రామ వీధుల్లో నిర్వహించిన స్వామివారి దివ్య రథోత్సవంలో పాల్గొన్నారు. మహిమాన్వితమైన శ్రీ ఆదినారాయణ స్వామి ఉత్సవాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు కొడకంచికి రావడం ఆనందదాయకమన్నారు. స్వామివారి కృపాకటాక్షాలతో రాష్ట్రంలో ప్రజా పాలన సుభిక్షంగా సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో టి.పిసిసి సభ్యులు కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి ,మాజీ సర్పంచ్ పెంట గౌడ్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం కోరబోయిన నరేష్ యువజన నాయకుడు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిటిసి జిన్నారం పుట్టి భాస్కర్, ప్రతాప్ రెడ్డి, సంపత్ రెడ్డి, రాష్ట్ర కార్మిక నాయకుల వరప్రసాద్ రెడ్డి, స్థానిక నాయకులు రాజు, నరేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ అభిలాష్ గౌడ్, దిగంబర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు వివిధ గ్రామాల ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారం మండలం కొడకాంచి ఆదినారాయణ స్వామిని దర్శించుకున్న బి.ఆర్.స్. పార్టీ నాయకులు

**జిన్నారం జి.వెంకటేశం గౌడ, చినుముల గోవర్ధన్ రెడ్డి, బొల్లారం బాల్ రెడ్డి**

**కరపత్రం దినపత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండలం కొడకాంచి గ్రామంలో పురాతనమైనటువంటి మహిమగల దేవుడు ఆదినారాయణ స్వామి జాతరకు హాజరైన బి.ఆర్.స్. పార్టీ నాయకులు ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి దర్శనం చేసుకున్నారు,ఈ సందర్భంగా జిన్నారం జి. వెంకటేశం గౌడ్, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, బొల్లారం బాల్ రెడ్డి మాట్లాడుతూ జిన్నారం మండలంలోని కొడకంచి గ్రామంలో అత్యంత ప్రతిష్టాత్మకమైనటువంటి ఆదినారాయణ స్వామి అతి పురాతనమైనటువంటి గుడి ఏ రాష్ట్రాలలో లేనటువంటి బంగారు బల్లి వెండి బల్లి, కంచి కామకోటి లోనే ఉంది, ఈ ఈ కొడకంచి ఆదినారాయణ స్వామి గుడిలోనే మహిమగల పవిత్ర మందిరం ఏ ఉంది, ఇటువంటి పవిత్ర మహిమగల గుడి దర్శించుకుని రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో దినదినము అభివృద్ధి చెందాలని ఆ భగవంతుని కోరుకోవడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం అత్యంత పవిత్రంగా జాతరను కొనసాగిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ కి కమిటీ సభ్యులకు అర్చకులకు వివిధ గ్రామాల ప్రజలకు శు





భాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర నలుమూలల దేశ నలుమూలల ఖ్యాతిని తీసుకొచ్చే విధంగా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని కోరడం జరిగింది. కార్యక్రమం జిన్నారం జి. వెంకటేష్ గౌడ్,గోవర్ధన్ రెడ్డి ,కోలన్ బాల్ రెడ్డి, ఆదర్ష్ రెడ్డి, మాణిక్ యాదవ్,కుమార్ గౌడ్,మాజీ సర్పంచ్



శివరాజ్, శ్రీశైలం,మండల పార్టీ అధ్యక్షులు నాయికోటి రాజేష్, ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, నరేందర్, ఆకుల భార్గవ్,డైరెక్టర్ మోహన్, గోపి గౌడ్,కృష్ణ, భీమ్ రావు, బండి శ్రీకాంత్ గౌడ్, నిఖిల్ గౌడ్, గణేష్,శ్రీకాంత్ గౌడ్,పరమేష్ రెడ్డి,గద్దె గణేష్,సాయి గౌడ్,శెట్టి సత్తి,భాస్కర్ వెంకటేష్,సుభాష్, టైగర్ శ్రీకాంత్,అనిల్, వికాస్, వికీ, వివిధ గ్రామాల నాయకులు ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటాయి

**– మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికాగుప్తా అన్నారు**

" కరుణాకర్ మల్లిగారి,కరపత్రం మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి "

ప్రతి కుటుంబంలో మహిళలు ఆరోగ్యంగాఉంటేకుటుంబ వ్యవస్థ అంతా ఆరోగ్యంగా ఉంటుందని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికాగుప్తా

శుక్రవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రోమ్ము, గర్భశయ ముఖద్వారా క్యాన్సర్ పై నిర్వహించిన హెల్త్ క్యాంపుకు అదనపు కలెక్టర్లు రాధికాగుప్తావిజయేందర్ రెడ్డి లు హాజరయ్యారు.ఈ క్యాంపుకు హాజరైన అదనపు కలెక్టర్లకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిరఘునాథ స్వామి పుష్పాలు అందించి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాధికా గుప్తా మాట్లాడుతూ మెడికల్ డిపార్ట్ మెంట్ వారు మెడికల్ క్యాంపు ఉచితంగా వైద్య చికిత్సలు, పరీక్షలు అందించడం ఎంతో హార్షనీయమని అన్నారు. కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది అందరుఈ క్యాంపును సద్వినియోగం చేసుకొని అవసరమైన పరిక్షలు అన్ని





చేయించుకోవాలని సూచించారు.మహిళ ఉద్యోగులు ఇంటి పనులు, కార్యాలయ విధులలో నిమగ్నమై తమ ఆరోగ్యం పట్ల కొంత నిర్లక్ష్యం వహిస్తారని, ముఖ్యంగా వారి కోసంఈ మెడికల్ క్యాంపు ఎంతో ఉపయోగకరమన్నారు. మహిళ ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టితో రోమ్ము, గర్భశయ ముఖ ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఎంతో ఖరీదుతోకూడుకున్నవైనప్పటికి వైద్య శాఖ వారు మహిళ ఉద్యోగులకు ఈపరీక్షలు ఉచితంగానిర్వహించడం ఎంతోఅభినందనీయమన్నారుఈ క్యాంపును కలెక్టరేట్ సిబ్బంది అందరు వినియోగించుకొనితమ ఆరోగ్యం పట్లశ్రద్ధ వహించాలని సూచించారు.మెడికల్ క్యాంపులోఅధిక సంఖ్యలో సిబ్బంది అధికారులు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్లు రక్త పరీక్షలు, బిపి పరీక్షలు చేయించుకున్నారు.అనంతరం జిల్లావైద్య శాఖాధికారి రఘునాథస్వామి మాట్లాడుతూఈ ఉచిత మెడికల్ క్యాంపులో జనరల్ ఫిజిషియన్, గైనకాలజీ, డెర్మాటలజీ,
డెంటల్,రేడియాలజీవిభాగాలుఅందుబాటులోఉన్నాయన్నారు.గ్రాన్యుల్స్ ఇండియా లిమిటెడ్,స్వతవ క్యాన్సర్ కేర్ వారి భాగస్వామ్యంతో ఈ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ వైద్య శిబిరంలో 224 మంది ఉద్యోగులు పాల్గొనగా, 448రక్త నమునాలు తీసుకున్నామన్నారు. 61 మందికి సర్వైకల్, 124 మందికి ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామన్నారు.ఈ మెడికల్ క్యాంపులో డిఆర్ఓ హరిప్రియ,లా ఆఫీసర్ చంద్రావతి డాక్టర్లు,మెడికల్ సిబ్బంది,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ జర్నలిస్టుల సంక్షేమానికి డబ్ల్యూజేఐ కృషి

**– రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్..**
**–సిరిసిల్లలో యూనియన్ సభ్యత్వ నమోదు ప్రారంభం...**

**కరపత్రం శంకరపట్నం ఫిబ్రవరి 8**
ఎంతగానో విస్తరించినప్పటికీ, గ్రామీణ జర్నలిస్టుల స్థితిగతుల్లో ఎలాంటి మార్పు లేకుండా పోయిందని, వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా డబ్ల్యూజేఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బీఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ఆయన ప్రారంభించారు.టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా కోశాధికారి గంగు సతీష్, సంయుక్త కార్యదర్శి దీకొండ అశోక్, కార్యవర్గ సభ్యుడు
సిద్దోజు ప్రశాంత్ లు ఆ యూనియన్ లో తమ పదవులకు రాజీనామా చేసి రావికంటి శ్రీనివాస్ సమక్షంలో డబ్ల్యూజేఐ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
రాష్ట్రంలోని ఒకటి రెండు ప్రధాన దినపత్రికలు మినహాయిస్తే, మెజారిటీ పత్రికలు గ్రామీణ జర్నలిస్టులకు లైన్ అకౌంట్లు కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొని ఉందన్నారు. పనివేళలు, వేతనాలు లేని వ్యవస్థ జర్నలిజం రంగంలో కొనసాగుతుండడం దురదృష్టకరమన్నారు. గ్రామీణ జర్నలిస్టుల స్థితిగతులను అటు ప్రభుత్వాలు, ఇటు యాజమాన్యాలు విస్మరించాయని ఆయన ఆరోపించారు. గ్రామీణ జర్నలిస్టుల స్థితిగతుల్లో





మార్పు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం, యాజమాన్యాలపై ఒత్తిడి పెంచాల్సిన బాధ్యత జర్నలిస్టు సంఘాలపై ఉందన్నారు. దురదృష్టవశాత్తు ఈ బాధ్యతను ఆయా సంఘాలు విస్మరించాయన్నారు. తాము గ్రామీణ జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడతామని తెలిపారు.క్రమశిక్షణ, విలువలు, జర్నలిస్టుల సంక్షేమం కోసం డబ్ల్యూజేఐ నిబద్ధతతో పనిచేస్తుందని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివరాత్రి ప్రమోద్ కుమార్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా డబ్ల్యూజేఐకి జర్నలిస్టుల నుండి విశేష ఆదరణ లభిస్తోందని చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సంఘాన్ని శక్తివంతంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని కోరారు.సభ్యత్వ నమోదు ప్రారంభ కార్యక్రమంలో బొడ్డు పరుశరాములు, కటకం సంతోష్, కంకణాల శ్రీనివాస్,అల్లె రమేష్, నాయిని బాబు, రాపల్లి భాస్కర్, బుస్స రామనాథం, ఆకునూరి శంకర్, మడుపు మేఘనాధ రెడ్డి, భాస్కర్, దొంతుల రాజేశం తదితరులు పాల్గొన్నారు.